HICON SERIES

CLASS 4 TERM-1

# తెలుగు భారతి

LESSON 1

## దేశభక్తి






CLICK HERE TO ACTIVATE

LESSON

# 1. దేశభక్తి



భారతమాతకు జేజేలు
        బంగరు భూమికి జేజేలు
ఆసేతు హిమాచల
        సస్యశ్యామల జీవధాత్రికి జేజేలు ||భారత||
త్రివేణి సంగమ పవిత్ర భూమి నాల్గు వేదములు పుట్టిన భూమి
గీతామృతమును పంచిన భూమి పంచశీల బోధించిన భూమి ||భారత||
శాంతి దూతగా వెలసిన బాపూ జాతిరత్నమై వెలిగిన నెహ్రూ
విప్లవ వీరులు, వీరమాతలు ముద్దు బిడ్డలై మురిసే భూమి ||భారత||
సహజీవనము, సమ భావనము సమతావాదము వేదముగ
ప్రజాక్షేమము ప్రగతి మార్గము లక్ష్యములైన విలక్షణ భూమి ||భారత||

# అభ్యాసము

## I. అర్థాలు :

| | | |
|---|---|---|
| మాత | = | అమ్మ |
| సేతు | = | సముద్రము |
| సస్యశ్యామలం | = | పచ్చని పంటపొలాలు |
| ధాత్రి | = | భూమి |
| త్రివేణి | = | మూడు నదులు |
| సంగమం | = | కలయిక |
| పవిత్రం | = | స్వచ్ఛం |
| అమృతం | = | దేవతలు తాగే పానీయం |
| బోధించుట | = | చెప్పుట |
| దూత | = | రాయబారి |
| బాపు | = | గాంధీ మహాత్ముడు |
| వెలిగిన | = | ప్రకాశించిన |
| విప్లవ వీరులు | = | తిరుగుబాటు చేసిన గొప్పవారు |
| వీర మాతలు | = | వీరులను కన్న తల్లులు |
| మురిసే | = | సంతోషించే |
| సహజీవనము | = | కలిసి మెలిసి జీవించడం |
| ప్రగతి | = | అభివృద్ధి |
| విలక్షణం | = | ప్రత్యేకత కలిగిన |

## II. భావం :

భారతమాతకు వందనాలు. బంగారు భూమికి వందనాలు. బంగాళాఖాతం నుండి హిమాలయ పర్వతాల వరకు ఉన్న పైరుపచ్చలతో కూడిన నేలతల్లికి వందనాలు. మూడు నదులు కలిసిన స్వచ్ఛమైన నేల. నాలుగు వేదాలు పుట్టిన దేశము. భగవద్గీతను అందించిన నేల. పంచశీల సూత్రాలను చెప్పిన భరతభూమి. శాంతిని కోరిన మహాత్ముడు, జాతి రత్నము నెహ్రూ వంటి నేతలకు జన్మనిచ్చిన ప్రదేశం. ఎందరో స్వాతంత్ర్య నాయకులకు, వీరులకు జన్మనిచ్చిన మాతలు కల్గి సంతోషించిన భరతభూమి. అందరూ కలిసి మెలిసి ఉండాలనీ, అందరూ సమానులేనని వేదముగా కల్గిన గొప్ప భూమి. ప్రజలందరూ క్షేమముగా ఉండాలని అభివృద్ధి బాటలో నడవాలనే ఆకాంక్ష ఉన్నటువంటి భరతమాత ఇవే నీకు మా వందనాలు.

III. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. కవి ఎవరికి జేజేలు పలుకుతున్నాడు ?
2. ఈ గేయంలో వచ్చిన ముఖ్య నాయకులు ఎవరు ?
3. వేదములు ఎన్ని ?
4. భారతమాత లక్ష్యాలేమిటి ?

IV. క్రింది ఖాళీలను పూరించండి.

1. ______________________ భూమికి జేజేలు.
2. ______________________ బోధించిన భూమి.
3. ______________________ దూతగా వెలసిన బాపూ.

V. వ్యతిరేక పదాలు వ్రాయండి.

1. పవిత్రం × ______________________
2. శాంతి × ______________________
3. క్షేమము × ______________________
4. లక్ష్యము × ______________________